# గ్రామాల్లో బతుకమ్మ చీరెల పంపిణీ

సారంగాపూర్, సెప్టెంబర్ 6 మండలంలోని జామ్, ధని, ఆలూర్, చించోలి(బి), కౌట్ల(బి), చించోలి(బి), స్వర్ణ, అడెల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం మహిళలకు ప్రభుత్వం మంజూరు చేసిన బతుకమ్మ చీరెలను ఆయా గ్రామాల సర్పంచ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా 18 సంవత్సరాలు నిండిన మహిళలకు చీరెలు పంపిణీ చేస్తుందన్నారు. ఇందులో ఆడెల్లి ఆలయ కమిటీ చైర్మన్ ఆయిటి చందు, సర్పంచ్‌లు లక్ష్మి, యశోద, దండురాధ, ఎంపీటీసీలు మహిపాల్ వనజ, శ్రీనివాస్ యాదవ్, ఉపసర్పంచ్ కరిపె విలాస్, నాయకులు నారాయణ, పంచాయతీ కార్యదర్శి అశోక్, నాయకులు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

**కడ్తాల్‌లో..**

సోన్, అక్టోబర్ 6 : సోన్ మండలం కడ్తాల్ గ్రామంలోని శుక్రవారం గ్రామ సర్పంచ్ బర్మ లక్ష్మీరాజనర్సయ్య అందజేశారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరెలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ బర్మదాస్, మహిళలు పాల్గొన్నారు.



సారంగాపూర్ : జామ్ గ్రామంలో బతుకమ్మ చీరెలను అందిస్తున్న నాయకులు



సోన్ : బతుకమ్మ చీరెలను అందిస్తున్న గ్రామ సర్పంచ్ బర్మ లక్ష్మీరాజనర్సయ్య



వినాయక నిమజ్జన శోభాయాత్రలో ఎస్పీ ప్రవీణ్‌కుమార్, పోలీస్ సిబ్బంది

# పోలీసుల ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 6 : నిర్మల్ జిల్లా కేంద్రంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో నెలకొల్పిన వినాయకుడిని శుక్రవారం నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అశ్వవాహనంపై వినాయకుడి ఊరేగింపు నిర్వహిస్తూ సంప్రదాయ నృత్యాలతో పోలీసులు చేపట్టిన నిమజ్జన శోభాయాత్ర ఆకట్టుకుంది. శోభాయాత్రను క్యాంపు కార్యాలయంలో ఎస్పీ ప్రవీణ్‌కుమార్ ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్సవాలను ముగించుకున్నామని, వచ్చే నవరాత్రోత్సవాలను సైతం సంప్రదాయబద్ధంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాల ని పేర్కొన్నారు.

## పోస్టర్ల ఆవిష్కరణ

నిర్మల్ టౌన్, అక్టోబర్ 6 : యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 8న హైదరాబాద్‌లో నిర్వహించనున్న యాదవ సభ పోస్టర్లను శుక్రవారం నిర్మల్‌లో ఆ సంఘం నాయకులు విడుదల చేశారు. యాదవ సభకు పెద్ద ఎత్తున యాదవ బంధువులు తరలిరావాలని కోరారు. నాయకులు శ్రీకాంత్‌యాదవ్, మనోజ్‌యాదవ్, అనంతుల యాదవ్, లక్ష్మణ్‌యాదవ్ పాల్గొన్నారు.

# గ్రామాలాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



భూమిపూజ చేస్తున్న సర్పంచ్ సుంచు బాపులక్ష్మి, డీసీసీబీ మాజీ చైర్మన్ రాంకిషన్‌రెడ్డి

మామడ, అక్టోబర్ 6 : గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులను విడుదల చేస్తుందని మాజీ డీసీసీబీ మాజీ చైర్మన్ కొరిపెల్లి రాంకిషన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కప్పన్‌పెల్లి గ్రామంలో సర్పంచ్ సుంచు బాపులక్ష్మితో కలిసి రూ.20లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఎంపీవో గోవర్ధన్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ చంద్రశేఖర్ గౌడ్, నాయకులు కృష్ణారెడ్డి, సాయిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, లింగన్న, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్ తదితరులు ఉన్నారు.

**డీసీసీబీ డైరెక్టర్‌కు సన్మానం**

పది గ్రామాలను కలుపుతూ పొన్కల్ నూతన మండల ఏర్పాటుకు కృషి చేసిన డీసీసీబీ డైరెక్టర్ చిక్యాల హరీశ్‌కుమార్ ను మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. అలాగే యువజన సంఘాల సభ్యులు, వీడీసీ సభ్యులు, జేఏసీ నాయకులు, ఉపాధ్యాయులు సన్మానించారు. రేషన్ డీలర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మౌలానా, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# షీటీం ఆధ్వర్యంలో అవగాహన




అవగాహన కల్పిస్తున్న షీటీం సిబ్బంది

సోన్, అక్టోబర్ 6 : సోన్ మండలం వెల్మల్ బొప్పారం ఉన్నత పాఠశాలలో షీటీం సేవలపై విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఎవరైనా ఆకతాయిలు వేధిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే షీటీంకు ఫోన్ చేయాలని షీటీం ఎస్ఐ సుమంజలి సూచించారు. ఆపదలో ఉన్నప్పుడు 100 నంబర్‌కు అత్యవసరంగా కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విద్యాసాగర్, హెచ్‌సీ లింగయ్య, సిబ్బంది రమాదేవి, రాధిక, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు అండగా 'గృహలక్ష్మి'

నర్సాపూర్(జీ), అక్టోబర్ 6 : పేద కుటుంబాలకు అండగా గృహలక్ష్మి పథకం నిలుస్తుందని ఎంపీపీ కొంద్ర రేఖా రమేశ్ పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మండల కేంద్రానికి చెందిన 57 మందికి, రాంపూర్ 15 మందికి, టెంబుర్ణి నుంచి 17 మందికి, కుస్లీ నుంచి 22 మందికి అంజనీ తండా నుంచి 11మంది లబ్ధిదారులకు అర్హత పత్రాలను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ ప్రతి ఒక్కరు గృహం కలిగి ఉండాలనే సంకల్పంతోనే ఇంటి నిర్మాణానికి రూ. 3 లక్షలు సర్కారు అందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అల్లాడి వనజ, జడ్పీటీసీ చిన్న రామయ్య, ఎంపీటీసీ మల్లేశ్, కోఆప్షన్ మెంబర్ ఫసి, పంచాయతీ కార్యదర్శులు, వీణా రెడ్డి, సంస్కృతి, కిరణ్, నవనీత్, శైలజ, సర్పంచ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు గృహలక్ష్మి అర్హత పత్రాలను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

# రేషన్ డీలర్ల ఆనందోత్సాహం

- కమిషన్ పెంపుతో సంబురం
- రూ.70 నుంచి రూ.140కి పెంచిన ప్రభుత్వం



లబ్ధిదారుల వివరాలు కేవైసీ చేస్తున్న రేషన్ డీలర్

మామడ, అక్టోబర్ 6 : రేషన్ డీలర్లకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. క్వింటాల్‌కు రూ.70 ఉన్న కమిషన్‌ను రూ.140కి పెంచింది. ఈ మేరకు ఇటీవల ప్రభుత్వం జీవో జారీ చేసింది. దీంతో వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక మంత్రి తన్నీరు హరీశ్‌రావు, పౌర సరఫరాల మంత్రి గంగుల కమలాకర్ ఇటీవల రేషన్ డీలర్ల సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపి పలు డిమాండ్ల పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ మేరకు కమిషన్‌ను రూ.140కి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇదీ కాక రూ. 5 లక్షల బీమా సౌకర్యం, ఏదేని కారణాలతో డీలర్ చనిపోతే అంత్యక్రియల కోసం రూ.10వేల ఆర్థిక సాయం అందించనున్నారు. డీలర్ కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల విలువైన హెల్త్ కార్డు సైతం అందించనున్నది. జీవో జారీ చేయడంపై రేషన్ డీలర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**కేసీఆర్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం..**



చాలీచాలని కమిషన్‌తో కుటుంబాలను పోషించుకుంటున్నాం. గత ప్రభుత్వాలు మా డిమాండ్లపై ఎప్పుడూ కనికరం చూపలేదు. కేసీఆర్ ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించింది. ఇప్పుడు కమిషన్ పెంచుతూ జీవో విడుదల చేయడం సంతోషంగా ఉంది.

**- మేక సరిత, రేషన్ డీలర్(కొరిటికల్)**

# పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

పెంబి, అక్టోబర్ 6: పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు పేర్కొన్నారు. శుక్రవారం మందపల్లి గ్రామంలో డ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసర ప్రాంతాల్లో మురుగు నీరు, కొబ్బరి ఇప్పలు, టైర్లు లేకుండా చూసుకోవాలన్నారు. పంచాయతీకార్యదర్శి సుజాత, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.